# జడ్జి ఇంట్లో నోట్ల కట్టలు!



- ఢిల్లీ హైకోర్టు జడ్జి యశ్వంత్‌వర్మ నివాసంలో భారీగా నగదు!
- అగ్ని ప్రమాదంతో వెలుగులోకి..
- అంతర్గత విచారణకు సీజే ఆదేశం
- అలహాబాద్ హైకోర్టుకు బదిలీ

› 7

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శనివారం SATURDAY 22.3.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 286 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి

శనివారం, సూర్యోదయం: 6-19, సూర్యాస్తమయం: 6-27. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి తెల్లవారుజామున 5-24 వరకు. నక్షత్రం: మూల రాత్రి 3-24 వరకు. వర్జ్యం: రాత్రి 1-40 నుంచి రాత్రి 3-23 వరకు. రాహుకాలం: ఉదయం 9-21 నుంచి ఉదయం 10-52 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-19 నుంచి ఉదయం 7-56 వరకు. అమృతకాలం: రాత్రి 8-33 నుంచి రాత్రి 10-15 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

• నీళ్లు దొరకని గోస..



తెలంగాణలో ఒకవైపు వరిపంట కోతలకు సిద్ధమవుతుండగా మరోవైపు నీళ్ల కొరతతో చివరి తడులకు నీరందడం లేదు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎండిన వరి పొలంలో రైతు భూక్య రమేశ్ నాయక్

• నేల రాలిన ఆశ..



అసలే రకరకాల సమస్యలతో లబోదిబోమంటున్న రైతన్న పాలిట చెడగొట్టు వానలు పిడుగుపాటులా మారాయి. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం బండర్‌పల్లి గ్రామ శివారులో రాళ్లవానకు నేలకొరిగిన వరి

ఇటు ఎండి.. అటు తడిసి...

# వాలిన చేను.. కూలిన రైతు

## ఐదు ఉమ్మడి జిల్లాల్లో అకాల వర్షం.. దెబ్బతిన్న పంటలు

ప్రభుత్వమే కాదు అటు ప్రకృతి కూడా రైతన్నపై పగబట్టినట్టుంది. సర్కారు వైఫల్యంతో సాగునీటి సంక్షోభం ఏర్పడి ఒక వైపు పంటలు ఎండిపోతుండగా.. మరోవైపు వడగండ్ల వానలు దాపురించాయి. నీళ్లు లేక పంట ఎండుతుండగా, అంతో ఇంతో పండుతుందనుకున్న పంటలపై శుక్రవారం రాళ్లవాన పడింది. దాదాపు 5 ఉమ్మడి జిల్లాల్లో కురిసిన రాళ్లవానతో అనేక ఎకరాల్లో పంట నష్టం సంభవించింది. పొట్టకొచ్చి ఈనే దశలో ఉన్న వరి, మక్కజొన్న తదితర పంటలు వడగండ్ల దెబ్బకు నేలకొరిగాయి. కొన్నిచోట్ల మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం, మక్కలు తడిసిపోయాయి.

మరో 3 రోజులు రాళ్ల వానలు! › 11

### ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నయ్!

- డీడీలు కట్టి నెలలు దాటినా ఇచ్చే దిక్కులేదు
- కరెంట్ లేదు, పంటలు ఎండుతున్నయ్
- సిబ్బందితో సమస్యలు.. ప్రతి పనికి పైసలు
- ఈఆర్సీ విచారణలో రైతుల ఆవేదన

**ప్రాణాలు కబళిస్తున్న షాకులు**

- మూడు రోజులకు ఇద్దరు బలి
- రోజుకు రెండు పశువులు మృతి
- వెల్లడించిన ఎస్పీడీసీఎల్ › 5

### సాగర్ డేంజర్ బెల్స్!

- డెడ్‌స్టోరేజీకి చేరువలో నీటిమట్టం
- వరదకాలువకు ఆగిపోయిన నీళ్లు
- నిలిచిపోయిన వరదకాలువ మోటర్లు
- నీరులేక బోసిపోతున్న ప్రధాన కాలువ
- 30 వేల ఎకరాల ఆయకట్టుపై నీలినీడ
- తీవ్ర ఆందోళనలో అన్నదాతలు › 2
- శ్రీశైలం నుంచి విడుదల చేస్తేనే గట్టెక్కేది

### ఇప్పటికే రాలిన మట్టిపూలు 456

### ఇద్దరు రైతుల బలవన్మరణం

- రుణమాఫీ కాక.. రైతు భరోసా అందక ఉరేసుకున్న లింగన్న
- మక్క దిగుబడి రాక పురుగు మందు తాగిన మధుకృష్ణ
- ఆదిలాబాద్, ములుగు జిల్లాల్లో ఘటనలు › 5

# గారడీ మాటలు గాలి మేడలు

## భట్టి బడ్జెట్‌ను దుమ్ముదులిపిన బీఆర్ఎస్

## శాసనసభాపక్షం తరపున నిలదీసిన హరీశ్




- లక్ష కోట్ల వడ్డీలేని రుణాలని గత బడ్జెట్‌లో చెప్పారు
- ఈ రోజు వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు
- 4.5 లక్షల ఇండ్లు అన్నరు.. నాలుగైనా కట్టలేదు
- కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లోనూ విధ్వంసం
- ఆర్థికమాంద్యం కాదు.. మీ ఆలోచనల్లోనే మాంద్యం!
- దివాలా ప్రచారంతోనే పెట్టుబడులు రావట్లే: హరీశ్

హైదరాబాద్, మార్చి 21 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వ తాజా బడ్జెట్ గారడీ మాటలు, గాలిమేడలు అన్నట్టుగా సాగిందని బీఆర్ఎస్ విరుచుకుపడింది. అంకెలు చూస్తే ఆర్భాటంలా.. పనులు చూస్తే డొల్లతనంలా కనిపిస్తున్నదని ధ్వజమెత్తింది. తుది దశలో ఉన్న ఆరు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని గత బడ్జెట్‌లో చెప్పిన ప్రభుత్వం.. ఏ ఆరు ప్రాజెక్టులను పూర్తి చేసిందో, ఎన్ని ఎకరాలకు కొత్తగా నీళ్లిచ్చిందో చెప్పాలని డిమాండ్ చేసింది. వాస్తవ విరుద్ధంగా బడ్జెట్ రూపొందించడంపై బీఆర్ఎస్ దుమ్ముదులిపింది. ఆ పార్టీ శాసనసభాపక్షం తరపున మాజీ ఆర్థిక మంత్రి హరీశ్‌రావు శుక్రవారం అసెంబ్లీలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో మాట్లాడారు. గత, తాజా బడ్జెట్‌లను పోల్చిచూపుతూ.. సర్కారు మాటలకు, చేతలకు పొంతనలేని తీరును › 2వ పేజీలో



### బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి

- జీఎస్డీపీ వృద్ధి, తలసరి గణాంకాలే నిదర్శనం
- రెండేండ్ల నుంచి జీఎస్డీపీ తగ్గుతూ వస్తున్నది
- ఛోటేభాయ్‌ని బడేభాయ్ కాపాడటం లేదు
- కేంద్రం వివక్షను ప్రస్తావించరేం: అక్బర్ › 2



నియోజకవర్గాల పునర్విభజన అంశంపై శనివారం జరగనున్న అఖిలపక్ష సమావేశంలో పాల్గొనేందుకు చెన్నై చేరుకున్న బీఆర్ఎస్ ప్రతినిధి బృందం. చిత్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు

# దక్షిణాదికి అన్యాయమే

- డీలిమిటేషన్‌పై రాష్ట్రాలు ఐక్య పోరాటం చేయాలి
- ప్రాతినిధ్యమే కాదు.. కేంద్ర నిధులూ తగ్గిపోతాయి
- ఇది రాజకీయ సమతుల్యతను దెబ్బతీసే నిర్ణయం
- కేంద్రం విధానాన్ని తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాం
- ఇకనైనా స్పందించకుంటే చరిత్ర క్షమించదు: కేటీఆర్
- మరో జాతీయ ఉద్యమం తప్పదు: సీఎం స్టాలిన్

**నేడే చెన్నైలో అఖిలపక్షం సమావేశం**

**హాజరవుతున్న బీఆర్ఎస్ బృందం**

హైదరాబాద్, మార్చి 21 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదన దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న డీలిమిటేషన్ విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ ప్రాతినిధ్యం తగ్గి, దక్షిణ, ఉత్తరాది రాష్ట్రాల మధ్య అంతరం పెరుగుతుందని హెచ్చరించారు. దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న దక్షిణాది రాష్ట్రాలను ప్రాతినిధ్యం పరంగా వెనుకకు నెట్టి, విభజన రాజకీయాలను ప్రోత్సహించేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నదని ఆరోపించారు. ఈ ప్రతిపాదనను తాము తీవ్రంగా › 7వ పేజీలో

### హనీ ట్రాప్ మంటలు

- కర్ణాటకలో కుంభకోణం వెనుక కాంగ్రెస్ ముఖ్యనేత?
- ఇదంతా అధికారం కోసమేనా?
- అసెంబ్లీని కుదిపేసిన వివాదం
- 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలు 6 నెలలపాటు సస్పెన్షన్ › 7






### గ్రూప్-1పై సందేహాలెన్నో!

- ముదురుతున్న గ్రూప్-1 వివాదం
- రీవాల్యుయేషన్‌కు డిమాండ్
- ఇంగ్లిష్ మీడియం వారికే అధిక మార్కులు వచ్చాయంటున్న తెలుగు మీడియం అభ్యర్థులు
- కంటెంట్ కంటే చేతిరాతకే ఎక్కువ మార్కులిచ్చారని ఆరోపణ
- టీజీపీఎస్సీ గ్రీవెన్స్ సెల్‌కు వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు › 6

# ఔట్ సోర్సింగ్ సిబ్బంది అవుట్?

## లక్షా 20 వేల మందిపై వేటు!



- దశలవారీగా తొలగింపు!
- కీలక నిర్ణయం దిశగా ప్రభుత్వం!
- తొలి దశలో కమర్షియల్, రవాణా, ఎక్సైజ్, కార్మిక శాఖల్లో అమలు

హైదరాబాద్, మార్చి 21 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేయబోతున్నదా? వివిధ శాఖల్లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న డీబీఏలను (డాటా బేస్ అడ్మినిస్ట్రేటర్) తొలగింపులకు రంగం సిద్ధం చేసిందా? ఉద్యోగులకు జీతభత్యాల చెల్లింపులకు నగదు కొరత ఉన్నదని సీఎం ప్రకటించిన నేపథ్యంలో కాస్ట్ కటింగ్ పేరుతో చిరు ఉద్యోగులపై వేటు వేస్తున్నారా? ఏజెన్సీల ద్వారా › 5వ పేజీలో

### కొత్త దరఖాస్తులకే 'యువ వికాసం' › 6

